# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023

MEDAK

పేజీలు : 12
PAGES


మెదక్‌లో మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్ రావు



# మెదక్‌కు మహర్దశ

- రూ.180 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం
- మరో రూ. 180 కోట్లతో 450 పడకల దవాఖాన ఏర్పాటు
- కార్పొరేట్ స్థాయిలో అందనున్న వైద్యసేవలు
- అన్ని వర్గాలకు అండగా సీఎం కేసీఆర్
- పుష్కలంగా సాగునీటితో పెరిగిన పంటల విస్తీర్ణం
- దండిగా ఎరువులు, నిరంతరంగా విద్యుత్ సరఫరా
- తొమ్మిదేండ్లుగా కరువు లేదు.. కర్ఫ్యూలేదు..
- కాంగ్రెస్, బీజేపీ మాటలు విని ఆగం కావద్దు
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- మెదక్ వైద్యకళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన
- కలెక్టరేట్‌లో మంత్రి సత్యవతిరాథోడ్‌తో కలిసి ఎరుకల సాధికారిత పథకానికి శ్రీకారం
- మెదక్ చర్చి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ
- భారీగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు



మెదక్ చర్చి కంపౌండ్‌లో సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు

**సీఎం కేసీఆర్ చొరవతో మెదక్ జిల్లా** రూపురేఖలు మారిపోయాయని, అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో ఆయన పర్యటించి మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సఖీ కేంద్రం, జిల్లా గ్రంథాలయంతో పాటు రూ.70 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎరుకల సాధికారత పథకాన్ని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. జిల్లా కేంద్రంలో రూ.180 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నామన్నారు. మరో రూ.180 కోట్లతో 450 పడకల దవాఖానను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు జిల్లా కార్యాలయాలు సంగారెడ్డిలో ఉండడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, నేడు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషితో నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, రామాయంపేట రెవెన్యూ డివిజన్, రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటయ్యాయని, రైలు సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. రైతుబంధు, 24గంటల విద్యుత్ సరఫరా, దండిగా ఎరువులు అందిస్తుండడంతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు.

*-మెదక్ నమస్తే తెలంగాణ/మెదక్ అర్బన్/మెదక్ రూరల్, అక్టోబర్ 5*

సెంటర్ స్ప్రెడ్‌లో..



మెదక్ చర్చి కంపౌండ్ సభకు హాజరైన ప్రజలు

## బతుకమ్మ మురిపెం



- వాడవాడలా సంబురంగా చీరెల పంపిణీ
- లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- అర్హులందరికీ పంపిణీ
- బీఆర్ఎస్ సర్కారుపై మహిళల ప్రశంసలు

# విద్యార్థులకు వరం.. అల్పాహారం

- నేటి నుంచి ప్రభుత్వ బడుల్లో సీఎం అల్పాహారం పథకం
- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిర్ణయం
- ఇప్పటికే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్న సర్కార్
- సంగారెడ్డి జిల్లాలో లక్షా 25 వేల మంది విద్యార్థులకు లబ్ధి
- నేడు పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం
- మెదక్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రస్తుతానికి నియోజకవర్గంలో ఒక్క పాఠశాలలో అమలు
- దసరా నుంచి అన్ని పాఠశాలల్లో షురూ
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం



3

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల** ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్' కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. వారం రోజుల పాటు రోజుకోక టిఫిన్‌తో మెనూ సిద్ధం చేశారు. పంచాయతీరాజ్, డబ్ల్యూడీఅండ్‌సీడబ్ల్యూ, ఆరోగ్య శాఖలు సమన్వయంతో దీనిని అమలు చేయనుండగా మెదక్ జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల జడ్పీహెచ్ఎస్‌లో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రస్తుతానికి ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో స్కూల్‌లో ప్రవేశపెట్టి దసరా సెలవుల తర్వాత నుంచి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు.

*- మెదక్ న్యూస్‌నెట్‌వర్క్, అక్టోబర్ 5*

